కొనసాగిన విఒఎల ఆందోళన

ప్రజాశక్తి - నరసాపురం

విఒఎల మూడేళ్ల కాలపరిమితి సర్క్యులర్ రద్దుచేసి, ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు తెలగంశెట్టి సత్యనారాయణ అన్నారు. సోమవారం స్థానిక తహాశీల్దార్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ఎపి వెలుగు విఒఎల సంఘం ఆధ్వర్యంలో విఒఎలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా విఒఎలను తొలగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా మార్టుల్లో బలవంతపు సరుకుల కొనుగోలు ఆపాల న్నారు. 4 నెలల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలన్నారు. కూటమి ప్రభుత్వం కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చారని, దాన్ని రద్దు చేసి విఒఎల ఉపాధిని కాపాడాలని, అక్రమ తొలగింపులను ఆపాలని తెలిపారు. అనంతరం డిప్యూటీ తహాశీల్దార్ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కె.దుర్గ, జి.స్వాతి, ఎం.స్వర్ణలత, ఎం.బాలత్రిపుర సుందరి, జె.గీత, ఎస్.వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

మాటలు బారెడు.. నిధులు బెత్తెడు..!

చింతలపూడి ఎత్తిపోతలకు రూ.150 కోట్లు

పశ్చిమ డెల్టా ఆధునికీకరణకు రూ.25 కోట్లు

పోలవరానికి రూ4,873 కోట్లు

నిర్వాసితులకు కేటాయింపుపై స్పష్టత కరువు

అన్నదాత సుఖీభవ జమపై రాని స్పష్టత

ప్రతిపాదిత బడ్జెట్‌పై అంతా అయోమయమే

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

కూటమి ప్రభుత్వం సోమవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కేటాయింపులు మాటలు బారెడు, నిధులు బెత్తెడు అన్నట్లుగా ఉన్నాయి. బడ్జెట్‌లో అభివృద్ధి పనులకు నిధుల కేటాయింపుల్లో స్పష్టత లేకుండాపోయింది. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల్లో పోలవరానికి కొంత మెరుగ్గా నిధులు కేటాయించినప్పటికీ, చింతలపూడి, డెల్టా ఆధునికీకరణ పనులకు సంబంధించిన నిధులు అరకొరగా ఉన్నాయి. రైతులు ఎంతగానో ఎదురుచూస్తున్న అన్నదాత సుఖీభవ పథకానికి రూ.4,500 కోట్లు కేటాయిస్తున్నట్లు బడ్జెట్‌లో పేర్కొన్నా రైతుల ఖాతాల్లో ఎప్పటికి జమ చేస్తారో స్పష్టత ఇవ్వని పరిస్థితి. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ సోమవారం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్‌పై జిల్లా రైతాంగం, ప్రజలు పెదవి విరుస్తున్నారు. ఆర్థిక మంత్రి తన ప్రసంగంలో చింతలపూడి ఎత్తిపోతల ప్రాజెక్టును పూర్తిచేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, తొలి ప్రాధాన్యత ప్రాజెక్టులుగా గుర్తించినట్లు తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులకు మొత్తం రూ.16 వేల కోట్లు వరకూ కేటాయించగా, చింతలపూడి ఎత్తిపోతలకు కేటాయించిన నిధులు మాత్రం కేవలం రూ.150 కోట్లు మాత్రమే. ఈ నిధులతో చింతలపూడి పనులు ఏవిధంగా ముందుకు సాగుతాయో తెలియని పరిస్థితి. చింతలపూడి తొలిదశ పనులు పూర్తికావడానికి రూ.3,782 కోట్లు అవసరమని అధికారులు అంచనా వేశారు. 2026కు ప్రాజెక్టును పూర్తి చేస్తామని ప్రభుత్వం చెబుతోంది. అలాంటప్పుడు రూ.150 కోట్లు కేటాయిస్తే ఏవిధంగా వేగంగా పనులు ముందుకు సాగుతాయో ప్రభుత్వమే చెప్పాలి. తూర్పు, పశ్చిమగోదావరి డెల్టా ఆధునికీకరణకు బడ్జెట్‌లో రూ.50.62 కోట్లు కేటాయించారు. దీనిలో పశ్చిమగోదావరిలో డెల్టా ఆధునికీకరణకు రూ.25 కోట్లు కేటాయించనున్నారు. జిల్లాలో డెల్టా ఆధునికీకరణ పూర్తికావాలంటే దాదాపు రూ.వెయ్యి కోట్లు వరకూ అవసరం. ఏడాదికి కనీసంగా రూ.300 కోట్లు పనులైనా చేస్తే తప్ప పూర్తికావు. అరకొర నిధులతో డెల్టా ఆధునికీకరణ పనులు ఏవిధంగా ముందుకు తీసుకెళ్తారో ప్రభుత్వమే చెప్పాలి. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలవరం ప్రాజెక్టుకు బడ్జెట్‌లో రూ.4,873 కోట్లు కేటాయించారు. పోలవరం ప్రాజెక్టులో అత్యంత కీలకం నిర్వాసితులకు పరిహారం అందించడం. కేటాయించిన నిధుల్లో నిర్వాసితులకు ఎంతమేర కేటాయించారో స్పష్టత లేదు. తమకు నిధుల కేటాయింపుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని నిర్వాసితులు కోరుతున్నారు.

అన్నదాత సుఖీభవ జమ ఎప్పుడు..?

గత ప్రభుత్వం రైతుభరోసా కింద కేంద్రం ఇచ్చే పిఎం కిసాన్ పథకంతో కలుపుకుని రైతులకు ఏడాదికి రూ.13,500 ఇచ్చేది. తాము అధికారంలోకి వస్తే రూ.20 వేలు ఇస్తామని కూటమి ప్రకటించింది. కేంద్రం ఇచ్చే రూ.ఆరువేలు కాకుండా, రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు ఇవ్వనున్నట్లు చెబుతున్నారు. రైతుభరోసా పేరును అన్నదాత సుఖీభవ కింద మార్చారు. ఖరీఫ్ సాగు పూర్తవుతున్నా ఇప్పటికీ రైతుల ఖాతాల్లో అన్నదాత సుఖీభవ సొమ్ము జమ కాలేదు. దీంతో రైతుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. బడ్జెట్‌లో అన్నదాత సుఖీభవకు రూ,4,500 కోట్లు కేటాయిస్తున్నట్లు చూపించారు. ఈ సొమ్ము రైతుల ఖాతాల్లో ఎప్పుడు జమ చేస్తారో మాత్రం స్పష్టత ఇవ్వలేదు. దీనిపై స్పష్టత ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

అభివృద్ధి పనులకు నిధుల కేటాయింపుపై కొరవడిన స్పష్టత

జిల్లాలో పలు అభివృద్ధి పనులకు సంబంధించిన బడ్జెట్ కేటాయింపులపైనా స్పష్టత లేకుండాపోయింది. కొల్లేరులో రెగ్యులేటర్ల నిర్మాణం, నరసాపురం ఫిషింగ్ హార్బర్, పాలకొల్లు సమీపంలోని దగ్గులూరు మెడికల్ కాలేజీ నిర్మాణానికి నిధుల కేటాయింపులు ఎక్కడా కనిపించని పరిస్థితి. వ్యవసాయ బడ్జెట్‌లోనైనా వరికి బోనస్ ఇస్తారని రైతులు ఆశించారు. అటువంటి ప్రకటన లేకుండాపోయింది. ఆక్వా, పామాయిల్ రైతులకు ప్రోత్సహకాలపైనా పెద్దగా ప్రస్తావన లేదు. జిల్లాకు నిధుల కేటాయింపు అరకొరగా ఉండటంతో ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ఫిర్యాదుల పరిష్కారంలో చొరవ చూపాలి

జిల్లా కలెక్టర్ నాగరాణి

ప్రజాశక్తి - భీమవరం

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి వచ్చే వినతులకు పరిష్కారం చూపడంలో అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)లో ప్రజల నుంచి జిల్లా వచ్చిన 164 వినతులను కలెక్టర్ స్వీకరించి, అధికారులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. గతవారం అందిన ఫిర్యాదుల పరిష్కారం, తాజా పరిస్థితిపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రజలు సమర్పించే వినతులను సంబంధిత శాఖల అధికారులు పూర్తిస్థాయిలో పరిశీలించి చర్యలు చేపట్టాలన్నారు. ఒక వేళ ఫిర్యాదు ఒకటి కంటే ఎక్కువ శాఖలకు సంబంధించి ఉంటే సమన్వయంతో వ్యవహరించి నాణ్యమైన పరిష్కారం చూపాలని ఆదేశించారు. ప్రజలు అందించే వినతులను ఒకటికి రెండు సార్లు క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా, గ్రామ, వార్డు సచివాలయ అధికారి వై.దోసిరెడ్డి, కెఆర్ఆర్‌సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణరెడ్డి, డ్వామా పీడీ కెసిహెచ్.అప్పారావు పాల్గొన్నారు.

వినతులు స్వీకరించి ప్రజలతో మాట్లాడుతున్న కలెక్టర్ నాగరాణి

స్వచ్ఛమైన తాగునీరందించాలి

కలెక్టరేట్ వద్ద మత్స్యపురిపాలెం గ్రామస్తుల ధర్నా

ప్రజాశక్తి - భీమవరం

తాగునీటి చెరువు కాలుష్యాన్ని అరికట్టి స్వచ్ఛమైన తాగునీరందించి తమ ఆరోగ్యాన్ని కాపాడాలంటూ భీమవరం కలెక్టరేట్ వద్ద సోమవారం వీరవాసరం మండలం మత్స్యపురిపాలెం గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. విషపూరితంగా ఉన్న తాగునీటి చెరువుకు తక్షణం మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు జుత్తిగ నరసింహమూర్తి మాట్లాడుతూ 33 సంవత్సరాల క్రితం తాను వీరవాసరం మండల అధ్యక్షులుగా ఉండగా గ్రామానికి తాగునీటి కోసం ప్రజలు అవస్థలు పడుతుంటే ఈ చెరువు తవ్వించామన్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే మంచి నీటి చెరువు విషపూరితంగా తయారైందన్నారు. సమస్యలు గాలికొదిలేసి పంచాయతీ రికార్డులు అప్పగించని కార్యదర్శులపై తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండల కన్వీనర్ పోతుల మృత్యుంజయ మాట్లాడుతూ గత 5, 6 నెలలుగా పారిశుధ్య పనులు చేయకపోవడం వల్ల కాలుష్యంతో గ్రామస్తులు అనేక వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. పారిశుధ్యంపై దృష్టి పెట్టాలని, ఆర్ఒ ప్లాంట్ ద్వారా స్వచ్ఛమైన తాగునీరిచ్చి ప్రజల ప్రాణాలు కాపాడాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కలెక్టర్ స్పందించి తక్షణం జిల్లా పంచాయతీ అధికారిని, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు గ్రామాన్ని సందర్శించి సమస్యలు తెలుసుకొని నివేదిక అందించాలని ఆదేశించారు. ధర్నాలో జి.నీలాంబరం, ఎన్.నాగేశ్వరరావు, జి.సుందరరావు, పి.శ్రీధర్, ఎస్.చిన్నబాబు, జి.చందు, ఎన్.సురేష్, జి.దావీదు, కె.ప్రేమానందం, బి.చిరంజీవి, జి.నీలాంబరం పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న మత్స్యపురిపాలెం గ్రామస్తులు

జెడ్‌పి రాజ'కీ'యం..!

వైసిపి జెడ్‌పిటిసిలకు అధికార పార్టీ ఝలక్

ఎన్నికల కోడ్ పేరుతో జెడ్‌పి అత్యవసర సమావేశం వాయిదా

ఇదేం తీరంటూ వైసిపి జెడ్‌పిటిసిల ఆందోళన

కోడ్ ముగిసిన తర్వాత సమావేశానికి అధికారులు ఓకే

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఉమ్మడి జిల్లా పరిషత్ రాజకీయం రోజురోజుకీ మలుపులు తిరుగుతోంది. జెడ్‌పి ఛైర్‌పర్సన్‌పై తిరుగుబాటు చేసిన వైసిపి జెడ్‌పిటిసిలకు అధికార పార్టీ తమ రాజకీయ వ్యూహంతో ఝలక్ ఇచ్చింది. సోమవారం జరగాల్సిన అత్యవసర జెడ్‌పి సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేసి వైసిపి సభ్యులకు ఊహించని షాక్ ఇచ్చింది. దీంతో వైసిపి జెడ్‌పిటిసి సభ్యులంతా ఆందోళనకు దిగడం, కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం ఇవ్వడం హాట్‌టాపిక్‌గా మారింది. వైసిపి నుంచి టిడిపిలో చేరిన జెడ్‌పి ఛైర్‌పర్సన్ గంటా పద్మశ్రీపై అనర్హత వేటు వేయాలని గడిచిన రెండు నెలలుగా వైసిపి జెడ్‌పిటిసిలు పట్టుబడుతున్న సంగతి తెలిసిందే. ప్రత్యేక సమావేశం నిర్వహించాలని అధికారులను కోరినా పట్టించుకోకపోవడంతో స్టాండింగ్ కమిటీ సమావేశాలను వైసిపి జెడ్‌పిటిసిలు బహిష్కరించారు. దీంతో ఈ నెల 11న జెడ్‌పి అత్యవసర సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు జెడ్‌పి సిఇఒ ప్రకటించారు.

అత్యవసర సమావేశం వాయిదాతో షాక్

జెడ్‌పి అత్యవసర సమావేశంలో ఏం మాట్లాడాలి. అవిశ్వాస తీర్మానం ఏవిధంగా పెట్టాలనే వ్యూహాలకు వైసిపి జెడ్‌పిటిసిలు గట్టి కసరత్తే చేశారు. సోమవారం ఉదయం పది గంటలకు సమావేశం జరగాల్సి ఉండగా ఆదివారం రాత్రి అనూహ్యంగా ఎంఎల్‌సి ఎన్నికల కోడ్ నేపథ్యంలో సమావేశం వాయిదా వేస్తున్నట్లు జెడ్‌పి అధికారులు ప్రకటించారు. రాత్రికి రాత్రి జెడ్‌పిటిసిలకు ఫోన్ చేసి సమాచారం తెలిపారు. అధికార పార్టీ వ్యూహంతో ఒక్కసారిగా జెడ్‌పిటిసి సభ్యులు షాక్‌కు గురయ్యారు. సమావేశం వాయిదా వేస్తున్నట్లు సమాచారం ఇచ్చినప్పటికీ సోమవారం ఉదయమే దాదాపు 35 మంది జెడ్‌పిటిసిలు జెడ్‌పి సమావేశ మందిరానికి చేరుకున్నారు. అధికారికంగా సమావేశం వాయిదా వేస్తున్నట్లు అధికారులు వారికి నోట్ రూపంలో అందించారు. దీంతో జెడ్‌పి ఛైర్‌పర్సన్ డౌన్‌డౌన్, సిఇఒ డౌన్‌డౌన్ అంటూ సభ్యులు ఆందోళనకు దిగారు. ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల షెడ్యూల్ ఈ నెల నాలుగో తేదీన వచ్చింది. అత్యవసర సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు ఎనిమిదో తేదీన ప్రకటించారు. అప్పటికే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. అటువంటప్పుడు సమావేశం నిర్వహిస్తున్నట్లు ప్రకటించి ఎందుకు వాయిదా వేశారనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. 11న అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కావడంతో ఎంఎల్ఎలు ఎవరూ సమావేశానికి హాజరయ్యే పరిస్థితి లేదు. ఎంఎల్ఎలు లేకపోతే జెడ్‌పిటిసి సభ్యులు మరింత గట్టిగా ఛైర్‌పర్సన్‌ను నిలదీసే పరిస్థితి ఉంటుందనే కారణంతోనే సమావేశాన్ని వాయిదా వేసినట్లు తెలుస్తోంది. సమావేశం ఎప్పుడు నిర్వహిస్తారో రాతపూర్వకంగా ఇవ్వాలని జెడ్‌పిటిసి సభ్యులంతా సిఇఒను పట్టుబట్టారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత వేస్తామని చెప్పినా తేదీ ప్రకటించాలని పట్టుబట్టారు. ఆయన అందుకు నిరాకరించడంతో అంతా ర్యాలీగా బయల్దేరి కలెక్టరేట్‌కు చేరుకుని 'మీకోసం' కార్యక్రమంలో ఉన్న కలెక్టర్ వెట్రిసెల్విని కలిశారు. కోడ్‌లో సమావేశం కుదరదని ఆమె చెప్పగా, కోడ్ ముగిశాక 15 రోజుల్లో సమావేశం జరపాలని సభ్యులు కోరారు. పరిశీలిద్దామని కలెక్టర్ చెప్పడంతో సభ్యులంతా వెనుదిరిగారు. సమావేశం వాయిదాపై ఎంఎల్‌సి కవురు శ్రీనివాస్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇటువంటి విధానాలు ఏమాత్రం ఆమోదయోగ్యంకాదని అన్నారు.

ఎవరో వెనకుండి అల్లరి చేయిస్తున్నారు

గంటా పద్మశ్రీ, జెడ్‌పి ఛైర్‌పర్సన్

ఎంఎల్‌సి ఎన్నికల కోడ్ నేపథ్యంలో సమావేశం నిర్వహించకూడదని కలెక్టర్ తెలిపారు. దీంతో వాయిదా వేశాం. వెంటనే సభ్యుల గ్రూపులో పెట్టడం, సమాచారం ఇవ్వడం సైతం జరిగింది. ఎవరో వెనకుండి అల్లరి చేయిస్తున్నారు. జెడ్‌పి ఛైర్‌పర్సన్‌గా బిసి మహిళ ఉండటం వారికి ఇష్టం లేదు. నా ఎన్నిక సమయంలోనూ కుట్రలు చేశారు. గత ప్రభుత్వంలో జెడ్‌పిటిసిలకు విలువ ఇవ్వడం లేదని అంతా అనుకున్న సంగతి మరిచిపోకూడదు. ఇంకా రెండేళ్లు పదవి ఉంది. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు అంతా కృషి చేద్దాం. కొంతమంది వ్యక్తులు సభ్యులను పావుల్లా వాడుకుంటున్నారు. ఆ మాటలు వినొద్దు. నాతో కలిసి ప్రయాణం చేయమని అందరినీ కోరుతున్నాను.

ప్రజలపై భారాలు ఆపాలి

ప్రజాపోరు కార్యక్రమంలో సిపిఎం నేతలు

ప్రజాశక్తి - భీమవరం టౌన్

మహిళలు, పిల్లలు, దళితులు, మైనార్టీలపై దాడులు అరికట్టాలని, ప్రజలపై వేస్తున్న భారాలను ఆపాలని, ధరల స్థిరీకరణ బోర్డులు ఏర్పాటు చేయాలని, విద్యుత్ ట్రూఅప్ ఛార్జీలు ప్రభుత్వమే భరించాలని సిపిఎం మండల కన్వీనర్ ఇంజేటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం భీమవరం మండలం రూరల్ వెంప గ్రామంలోని పెదపేటలో అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజా పోరు ప్రచార యాత్రను ప్రారంభించారు. ముందుగా వాల్ పోస్టర్ ఆవిష్కరించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రం, రాష్ట్రంలో మహిళలు, పిల్లలు, దళితులు, మైనార్టీలపై రోజురోజుకూ హత్యలు, అత్యాచారాలు, దాడులు పెరుగుతున్నాయన్నారు. దాడులు నిలువరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని తెలిపారు. దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. ధరలతో ప్రజలు సతమతమవుతుంటే మరోపక్క విద్యుత్ ఛార్జీలు భారాలను ప్రజలపై వేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వమే విద్యుత్ ట్రూఅప్ ఛార్జీలను భరించాలన్నారు. ఈనెల 15న కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

తణుకు : మహిళలు, విద్యార్థినులపై జరుగుతున్న దాడులను అరికట్టి, రక్షణ కల్పించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అడ్డగర్ల అయజకుమారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొండాలమ్మపుంతలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజాపోరులో భాగంగా ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి ప్రతాప్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా మహిళలకు రక్షణ లేకపోవడం బాధాకరమన్నారు. మహిళల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 14న తహాశీల్దార్ కార్యాలయం వద్ద జరిగే మహాధర్నాలో పెద్ద ఎత్తున తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు గార రంగారావు, దేవి, ఉమామహేశ్వరి, రాధా, లక్ష్మి, చిట్టెమ్మ, కనకరత్నం, రమణ, అన్నపూర్ణ పాల్గొన్నారు.

తణుకు రూరల్ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉద్యోగాలు వస్తాయని ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు నిరాశే మిగిలిందని సిపిఎం వేల్పూరు గ్రామ కార్యదర్శి బళ్ల చిన వీరభద్రరావు విమర్శించారు. వేల్పూరు శ్రీరమణనగర్ సిపిఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ప్రజాపోరులో భాగంగా ఇంటింటా ప్రచారం 3వ రోజు నిర్వహించారు. ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వీరభద్రరావు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ శాఖల్లో ఖాళీ గా ఉన్న పోస్టులను వెంటనే రిక్రూట్మెంట్ ప్రారంభించి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. మహిళల రక్షణ చట్టాలను ప్రతిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శాఖా కార్యదర్శి వాసా వెంకటేశ్వరరావు, అంబటి రామకృష్ణ, వాసా పోసియ్య, కరేళ్ల అర్జున్, విశ్వనాథం, ధన సత్యనారాయణ పాల్గొన్నారు.

భీమవరం టౌన్ : వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సిపిఎం నేతలు

నేడు ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థి గోపీమూర్తి నామినేషన్

సిద్ధాంతం నుంచి కాకినాడ వరకూ కార్లతో ర్యాలీ

కాకినాడ కలెక్టరేట్ కోర్టు హాల్లో నామినేషన్ సమర్పణ

విద్యార్థి దశ నుంచే విద్యారంగ సమస్యలపై గోపీమూర్తి పోరాటం

ప్రజాశక్తి - భీమవరం

ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్‌సి పిడిఎఫ్ అభ్యర్థి బొర్రా గోపీమూర్తి ఈ నెల 12న నామినేషన్ దాఖలు చేయనున్నారు. కాకినాడ కలెక్టరేట్‌లో గోపీమూర్తి నామినేషన్ పత్రాలు సమర్పించనున్నారు. సిద్ధాంతం నుంచి కాకినాడ వరకూ ఉపాధ్యాయులు, ఉద్యోగులు, ప్రజాసంఘాల నేతలు, అధ్యాపకులు, అభిమానులు భారీ సంఖ్యలో కార్లలో ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఎంఎల్‌సి ఉప ఎన్నికల షెడ్యూల్ ఇప్పటికే విడుదల చేశారు. ఎన్నికల నోటిఫికేషన్ సోమవారం విడుదలైంది. దీంతో ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియ 18 సాగనుంది. 19న పరిశీలన, 21 వరకూ నామినేషన్ల ఉపసంహరణ కొనసాగనుంది. డిసెంబర్ 5న పోలింగ్, 9న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నిక 2021 మార్చిలో జరిగింది. ఆ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థిగా బరిలోకి దిగిన షేక్ సాబ్జీ అఖండ విజయం సాధించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా మొదటి ప్రాధాన్యతా ఓట్ల లెక్కింపులోనే విజయకేతనం ఎగురవేశారు. 2023 డిసెంబర్ 15న జరిగిన రోడ్డు ప్రమాదంలో షేక్ సాబ్జీ మృతి చెందారు. సాబ్జీ దాదాపు రెండున్నరేళ్లు మాత్రమే పదవిలో ఉన్నారు. ఇంకా మూడున్నరేళ్ల పదవీకాలం ఉండడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఉపఎన్నికకు సంబంధించి ఓటర్ల నమోదు, ముసాయిదా జాబితా వంటివి పూర్తి చేసి ఎన్నికల కమిషన్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసింది.

ఎంఎల్‌సి ఎన్నికల్లో పిడిఎఫ్‌దే పైచేయి

ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల్లో దాదాపు 16,318 మందికిపైగా ఉపాధ్యాయ ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. 2021లో జరిగిన ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థిగా షేక్ సాబ్జీ గెలుపొందారు. అంతకుముందు రాము సూర్యారావు పిడిఎఫ్ నుంచి గెలుపొందారు. ఈసారి జరగనున్న ఉప ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థిగా యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి గోపీమూర్తి బరిలోకి దిగుతున్నారు. ఇప్పటికే ఆయన ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల్లో ఉపాధ్యాయులను, సంఘాల నాయకులను కలిసి మద్దతు కోరారు. గెలిచిన అభ్యర్థి పదవీ కాలం 2027 మార్చి వరకూ ఉండనుంది.

విద్యార్థి దశ నుంచే సమరశీల భావాలు

యలమంచిలి మండలం నార్నిమెరక గ్రామంలోని గమళ్లపేటలో గోపీమూర్తి జన్మించారు. గోపీమూర్తి ప్రాథమిక విద్య ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో, హైస్కూల్ విద్య మట్లపాలెం జెడ్‌పి హైస్కూల్లో సాగింది. భీమవరం డిఎన్ఆర్ కళాశాలలో ఇంటర్, బిఎస్‌సి చదివారు. ఏలూరు సిఆర్‌రెడ్డి కళాశాలలో బిఇడి పూర్తిచేశారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఎంఎస్‌సి మ్యాథ్స్ పట్టా, నాగార్జున యూనివర్సిటీ నుంచి ఎంఎస్‌సి కెమిస్ట్రీ పట్టా, ఆంధ్రా యూనివర్సిటీ విశాఖపట్నం నుంచి ఎంఇడి పట్టా పొందారు. 1998లో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. తర్వాత స్కూల్ అసిస్టెంట్‌గా పని చేశారు. అత్తిలి మండలం కొమ్మర జెడ్‌పి హైస్కూల్లో పని చేస్తూ 12 ఏళ్ల సర్వీస్ ఉన్నప్పటికీ స్వచ్ఛందంగా ఉద్యోగ విరమణ చేశారు. ప్రజా ఉద్యమ సారధిగా, విద్యావేత్తగా గోపీమూర్తి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. విద్యార్థి దశలోనే గోపీమూర్తి విద్యార్థి సంఘంలో పనిచేసి సమస్యల పరిష్కారం కోసం పాటుపడ్డారు. నేదురుమిల్లి జనార్ధనరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రయివేటు ఇంజినీరింగ్ కళాశాలల్లో క్యాపిటేషన్ ఫీజు వ్యతిరేక ఉద్యమంలో పాల్గొన్నారు. 1991లో ఆనాటి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా జరిగిన అనేక ఉద్యమాల్లో ఉన్నారు.

ఉద్యమాల్లో గోపీమూర్తి ముద్ర

యుటిఎఫ్‌లో గోపీమూర్తి మండల స్థాయి నుంచి పైస్థాయి వరకూ కీలక భూమిక పోషించారు. 2023లో మండల ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టగా, 2015లో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పగ్గాలు చేపట్టారు. 2021లో రాష్ట్ర కోశాధికారిగా ఎన్నికయ్యారు. గతంలో పశ్చిమగోదావరి జిల్లా ఫ్యాప్టో ఛైర్మన్‌గా, 2017లో జెఎసి జిల్లా కోఛైర్మన్‌గా, 2022లో ఎస్‌టిఎఫ్ఐ జాతీయ కౌన్సిలర్‌గా ఎన్నికయ్యారు. 2007లో పదో తరగతి మూల్యాంకనం సందర్భంగా ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ పోరాడటంతో అక్రమ కేసులు బనాయించారు. రెండున్నరేళ్లపాటు కోర్టుల చుట్టూ తిరగాల్సి వచ్చింది. అప్రంటీస్ విధానాలకు వ్యతిరేకంగా సాగించిన పోరు, 2008లో జరిగిన సమ్మెలో గోపీమూర్తి ప్రముఖ పాత్ర పోషించారు. ఎట్టకేలకు 2012లో ప్రభుత్వం అప్రంటీస్ వ్యవస్థను రద్దు చేసింది. సిపిఎస్‌ను వ్యతిరేకిస్తూ శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి పశ్చిమగోదావరి జిల్లా మోగల్లు వరకూ 1700 కిలోమీటర్లు సాగిన మోటార్ సైకిల్ ర్యాలీలో గోపీమూర్తి పాల్గొన్నారు. 2022లో సిపిఎస్‌కు వ్యతిరేకంగా జరిగిన పోరులో క్రియాశీల పాత్ర పోషించారు.

సామాజిక సేవల్లోను ముందడుగు

కరోనాకాలంలో యుటిఎఫ్ అందించిన సేవల్లో గోపీమూర్తి తనవంతు పాత్ర పోషించారు. యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో కరోనా ఐసోలేషన్ సెంటర్ నిర్వహణలో ఇతర నేతలతో కలిసి గోపీమూర్తి తన వంతు కృషి చేశారు. ఆటో డ్రైవర్లు, కార్మికులు, జర్నలిస్టులు వంటి వారికి బియ్యం, కిరాణా సరుకులు, కూరగాయలు వంటివి అందించారు. ఇళ్లల్లో ఉన్న ప్రజలకు ఆహారం అందించే కార్యక్రమాలు కూడా చేపట్టారు.

ప్రత్యామ్నాయం చూపిస్తే ఖాళీ చేస్తాం

వెంకయ్య వయ్యేరు కాలువ గట్టువాసుల వినతి

ప్రజాశక్తి - ఆకివీడు

ప్రత్యామ్నాయం చూపితే ఇళ్లు ఖాళీ చేస్తామని, తమకు న్యాయం చేయాలని స్థానిక ఐ.భీమవరం రోడ్డు 12వ వార్డు వెంకయ్య వయ్యేరు కాలువ గట్టు వాసులు ఎండిఒ కార్యాలయంలో జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతిపత్రం అందజేశారు. 40 ఏళ్లుగా కాలువ గట్టుపై నివాసముంటున్న సుమారు 25 కుటుంబాల వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఐదు రోజుల క్రితం నగర పంచాయతీ సిబ్బంది వచ్చి తమకు నోటీసులిచ్చి వెంటనే కరెంట్ కట్ చేశారని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రతిరోజూ కరెంట్ ఆఫీస్‌లో తామందరం నిద్రిస్తున్నామని అయినా ఎలక్ట్రికల్ ఎఇ సమాధానం చెప్పడం లేదని తెలిపారు. ఎంఎల్ఎ కనీసం ప్రజల ఇబ్బందులను అర్థం చేసుకోకుండా ఈ విధంగా ఇళ్లను తొలగించండని అనడం సరికాదన్నారు. ప్రతి పౌరుడుకీ కూడు, గుడ్డ, నీడ సరిగ్గా అందిన నాడే నిజమైన అభివృద్ధి అని, పెద్దపెద్ద రోడ్లు, భవంతులు కట్టడం వల్ల అభివృద్ధి కాదన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా చేయడం బాధాకరమైన విషయమన్నారు. ప్రజలు ఎన్నుకున్న నాయకులు ప్రజలను ఇలా హింసించడం సరికాదన్నారు. తమకు ఇళ్ల స్థలాలు ఇప్పించాలని కోరారు. కార్యక్రమంలో బివి.వర్మ, బొడ్డుపల్లి.రాంబాబు, సందక సూరిబాబు ప్రజలు పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న 12వ వార్డు బాధితులు

ప్రయివేట్ స్కూళ్ల ఫీజుల్లో రాయితీ కల్పించాలి

నరసాపురం : జర్నలిస్టుల పిల్లలకు ప్రయివేట్ స్కూళ్ల ఫీజులో 50 శాతం రాయితీ ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు కృష్ణభగవాన్ అన్నారు. ఈమేరకు సోమవారం నరసాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆర్‌డిఒ దాసిరాజుకి వినతి పత్రాన్ని అందజేశారు.

సచివాలయ పనుల నుంచి తప్పించాలని వినతి

పెనుమంట్ర : వైద్య, ఆరోగ్య శాఖలోని పిహెచ్‌సిలలో పనిచేస్తున్న ఎఎన్ఎం, గ్రేడ్-3 తదితర ఉద్యోగులకు గ్రామాల్లోని సచివాలయం వారు చెప్పే పనుల నుంచి తప్పించాలని వారు కోరుతున్నారు. సోమవారం వారంతా స్థానిక మండల ప్రజా పరిషత్ వద్ద ఇన్‌ఛార్జి ఎంపిడిఒ బివిఎస్‌వి.శర్మకు ఈమేరకు వినతి పత్రం అందజేశారు. వైద్య, ఆరోగ్య శాఖలో అనేక బాధ్యతలు నిర్వహిస్తున్న తమకు గ్రామ సచివాలయాలలో కార్యదర్శులు సామాజిక పెన్షన్ల పంపిణీ, జియో ట్యాగింగ్ వంటి అదనపు పనులు కేటాయించకుండా తగిన ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు.

'వరద ముంపు బాధితులకు పరిహారం అందించాలి'

ఆకివీడు : వరదల్లో ముంపుకు గురై నష్టపోయిన కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సహాయం మంజూరు కాని వారందరికీ తక్షణమే అందించాలని పట్టణ పౌరుల సంక్షేమ సంఘం కన్వీనర్ బివి.వర్మ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మీకోసం కార్యక్రమంలో స్థానిక సమతా నగర్‌కు చెందిన పేదలతో కలసి ఆయన అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ప్రజా సంఘాల నాయకులు బొడ్డుపల్లి రాంబాబు, ఎస్.సూరిబాబు, బాధితులు సంపంగి విజయలక్ష్మి, ఆవుల దుర్గమ్మ పాల్గొన్నారు.

నేటి నుంచి సచివాలయ ఉద్యోగులకు శిక్షణ

నరసాపురం : మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నుంచి రెండు రోజుల పాటు సచివాలయ ఉద్యోగులకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఎంపిడిఒ రామకృష్ణంరాజు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ శిక్షణ నిర్వహిస్తామని తెలిపారు.

వైద్య శిబిరం ఏర్పాటు

మొగల్తూరు : డెంగీ జ్వరాలు అధికంగా ఉన్నాయని తమకు సమాచారం అందడంతో సిబ్బందితో గ్రామంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని మొగల్తూరు ప్రాథమిక ఆసుపత్రి వైద్యులు ఒ.దినేష్ కుమార్ తెలిపారు. తహశీల్దార్ కె.రాజకిషోర్, ఎంపిడిఒ సిహెచ్.త్రిశూలపానిలు గ్రామంలో పర్యటించి పారిశుధ్య నిర్వహణ, తదితర వాటిని పరిశీలించారు.

దర్బరేవు డ్రెయిన్‌పై రెగ్యులేటర్ నిర్మించాలి

మొగల్తూరు : దర్బరేవు డ్రెయిన్‌పై రెగ్యులేటర్ నిర్మించి రైతులను ఆదుకోవాలని కోరుతూ సోమవారం రెవెన్యూ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో రామన్నపాలెం సర్పంచి, ఉపసర్పంచి, రైతులు తహశీల్దార్ కె.రాజ కిషోర్‌కు వినతిపత్రం అందజేశారు.

నేటి నుంచి ఆధార్ మొబైల్ సేవలు

పెనుమంట్ర : మండలంలో పెనుమంట్ర -1, మార్టేరు-2 పరిధిలోని పాఠశాలలలో ఆధార్ మొబైల్ సేవలు ఈనెల 12 నుంచి 28వ తేదీ వరకు అందుబాటులో ఉంటాయని ఇన్‌ఛార్జి ఎంపిడిఒ బివిఎస్‌వి.శర్మ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

మట్కా చిత్ర యూనిట్ సందడి

తాడేపల్లిగూడెం : వరుణ్ తేజ్, మీనాక్షి చౌదరి కథనాయకులుగా యువ దర్శకుడు కరుణ కుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న మట్కా సినిమా ప్రచారంలో భాగంగా చిత్ర యూనిట్ సోమవారం సాయంత్రం తాడేపల్లిగూడెం శ్రీవాసవి ఇంజనీరింగ్ కళాశాలకు విచ్చేసింది. ఈనెల 14వ తేదీన మట్కా సినిమా విడుదల అవుతుందని తెలిపారు. వరుణ్ తేజ్ అందరినీ పలకరిస్తూ ఫొటోలు దిగారు.

కొత్తపల్లికి గజమాలతో సత్కారం

నరసాపురం : ఆంధ్రప్రదేశ్ కాపు కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమించబడిన మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడికి నరసాపురంలో కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. మండలంలోని చిట్టవరం పట్టణంలోని లాకుల వద్ద ఆయనకు స్వాగతం పలికేందుకు పలు గ్రామాల నుంచి ప్రజలు తరలివచ్చారు.

మ్యాథ్స్ స్టడీ మెటీరియల్స్‌తో విద్యార్థులు

విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందజేత

తణుకు : మండలంలో ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(ఎకెటిపి) వ్యవస్థాపకులు శ్రీచింతలపాటి సీతావరప్రసాద్ మూర్తిరాజు వర్ధంతి సభ పాఠశాల ప్రధానోపాధ్యాయుల అధ్యక్షతన నిర్వహించారు. తొలుత మూర్తిరాజు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ దాట్ల సూర్యనారాయణరాజు(జనతా రాజు), ఐఎంకెఎస్ రాజు(యోగా రాజు)లు మాట్లాడుతూ తన జీవితాన్ని, ఆస్తిని జిల్లాలో విద్యా వ్యాప్తికి అంకితం చేసిన మహనీయుడు మూర్తిరాజు అని అన్నారు. అనంతరం జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా గణిత ఉపాధ్యాయురాలు ఎస్‌కె రజియా ఆర్థిక సహకారంతో పదవ తరగతి విద్యార్థులకు మేథ్స్ స్టడీ మెటీరియల్ పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పి.శ్రీదేవి, డి.మంగతాయారు, పిఎన్.విజయలక్ష్మి, కె.అరుణ, ఉదయభాస్కర్, విమల పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదులను పరిష్కరించాలి : ఆర్‌డిఒ

నరసాపురం : ప్రజా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని నరసాపురం ఆర్‌డిఒ దాసిరాజు అధికారులను ఆదేశించారు. నరసాపురం సబ్ కలెక్టరేట్లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ కార్యక్రమాన్ని నిర్వహించారు. మొత్తం 32 ఫిర్యాదులు వచ్చాయని ఆర్‌డిఒ తెలిపారు. ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించిన ఆర్‌డిఒ వాటిని త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సబ్ డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

డ్వాక్రా యానిమేటర్ల సమస్యలు పరిష్కరించాలి

సిఐటియు ఆధ్వర్యాన తహశీల్దార్‌కు వినతి

పెనుమంట్ర : మండలంలోని డ్వాక్రా యానిమేటర్ల సమస్యలను ప్రభుత్వం సత్వరం పరిష్కరించాలని యానిమేటర్లు కోరారు. ఈమేరకు సోమవారం స్థానిక తహశీల్దార్ వై.రవికుమార్‌కు సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో డ్వాక్రా యానిమేటర్స్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి కోడి శ్రీనివాస్ ప్రసాద్ మాట్లాడుతూ కాల పరిమితి సర్క్యులర్ రద్దు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని, రాజకీయ ఒత్తుడులు అరికట్టాలని కోరారు. డ్వాక్రా యూనియన్ ప్రతినిధులు కొవ్వూరి రమ్య, మండ భాగ్యలక్ష్మి, బొక్క విజయలక్ష్మిలతో పాటు పలువురు కార్మికులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

పెనుగొండ : రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని ములపర్రు ది హిందూ ముస్లిం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఇన్‌ఛార్జి పర్సన్ రెహ్మాన్ అన్నారు. సోమవారం సొసైటీ ప్రాంగణంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. గ్రామ సర్పంచి మద్రే రాజేశ్వరి, రైతులు వెలిజేటి బాబు రాజేంద్రప్రసాద్, గుత్తుల లోకేష్, బొక్క విశ్వనాథం పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం

ఉండి: పాఠశాల అభివృద్ధికి దాతలు సహకారం అందించడం అభినందనీయమని ఉండి పెద్దపేట మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కలిదిండి బంగారం అన్నారు. వర్షం వస్తే పాఠశాల ప్రాంగణం బురదమయం అవుతుండడంతో ఇదే ప్రాంతానికి చెందిన చిట్టూరి సంసోను, అతని భార్య చిట్టూరి ఇందిరా జ్ఞాపకార్థం పాఠశాల ప్రాంగణం మొత్తం బొండు ఇసుక మట్టితో పూడ్చి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చేశారని అన్నారు. పాఠశాల అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి

భీమవరం : విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని ఆనాడే గుర్తించిన మహనీయుడు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ 137వ జయంతి, మైనార్టీ సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాగరాణి ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఇన్‌ఛార్జి జిల్లా మైనార్టీ అధికారి హెచ్‌విఎస్.మూర్తి, డిఇఒ కార్యాలయ సహాయ సంచాలకు ఎన్.సత్యనారాయణ, పాల్గొన్నారు.

గణపవరం : జాతీయ స్థాయిలో విద్యాసంస్థలు నెలకొల్పడంలో అబ్దుల్ కలాం ఆజాద్ కీలక పాత్ర పోషించారని గణపవరం డిగ్రీ కాలేజీ వైస్ ప్రిన్సిపల్ వై.మదురాజు అన్నారు. సోమవారం స్థానిక డిగ్రీ కాలేజీలో భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతిని ఘనంగా నిర్వహించారు. పిఒలు జి.వెంకటరమణ, పి.భాస్కరరావు, అధ్యాపకులు టి.అక్కిరాజు, కె.స్వరూపరాణి పాల్గొన్నారు.

పాలకొల్లు : పాలకొల్లు పట్టణంలోని జివిఎస్‌విఆర్ఎం మున్సిపల్ పాఠశాల రసూల్ సేవా సంస్థ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం ఆజాద్ 135వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. రసూల్ సేవా సంస్థ అధ్యక్షుల షేక్ నాయబ్ రసూల్, మహమ్మద్ మస్తాన్ వలీ ఖాన్, పాఠశాల హెచ్ఎం.భవానీప్రసాద్, రాయపూడి పాల్గొన్నారు. అనంతరం చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేశారు.

పారిశుధ్య పనుల పరిశీలన

నరసాపురం : పట్టణంలోని 6, 7, 8 వార్డులలోని పారిశుధ్య పనులను మున్సిపల్ కమిషనర్ ఎం.అంజయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పట్టణ పరిధిలో ఉన్న ప్రతి వార్డులో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. పారిశుధ్యం లోపిస్తే అంటురోగాలు ప్రబలే అవకాశం ఉందన్నారు. దోమల నిర్మూలన కోసం తగు చర్యలు తీసుకోవాలని శానిటరీ సిబ్బందిని ఆదేశించారు.

ప్రకటన

మహారాజశ్రీ తణుకు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

I.A.No.2/2024 in O.S.No.75/2016

పిటీషనర్లు : వెలగల అమ్మిరెడ్డి వగైరాలు

VS

రెస్పాండెంటు : కంకిపాటి రాజేశ్వరి, తండ్రి: బాతుయేలు, డో.నెం.29-8-9, గాడేల్లివారి వీధి, తణుకు, టి.జె.సి.జె.సి.

పై నెంబరులో 2వ ప్రతివాది అయిన కంకిపాటి రత్నం గారు చనిపోయినందున మీరు ఆమెకు వారసురాలు అయినందున దావాలో మిమ్ములను ప్రతివాదిగా జేర్పించవలసిందిగా కోరుచూ పిటీషను దాఖలు చేసినారు. సదరు పిటీషనులో శ్రీ కోర్టు వారు మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికీ తీసుకొనక Avoid చేయుచున్నందున మీకు Substitute Service ద్వారా పేపరు పబ్లికేషన్ ఇచ్చి నోటీసు అమలు జరుపవలసిందిగా శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు.

కాబట్టి ఈ నోటీసు ప్రచురించిన తేదీ లగాయితు నెల రోజులలో శ్రీ పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను.

పి.అప్పారావు
అడ్వకేట్, తణుకు
సెల్9396289499

మహారాజశ్రీ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు-కమ్-పస్ట్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 132/2023

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, దాని బ్రాంచ్ మేనేజర్
-వాది

మరియు

D-1) మెట్ల నారాయణరావు అండ్ అనదర్
-ప్రతివాదులు

ప్రతివాదులకు సమన్లు

D-1: మెట్ల నారాయణరావు, S/o. రామారావు, డోర్ నెం. 2-18, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

D-2: తోలేటి పాండురంగారావు, S/o. నర్సింహరావు, డోర్ నెం. 22-5-12, 19వ బ్లాకు, బంగారువారిచెరువుగట్టు, పాలకొల్లు, ప॥గో॥జిల్లా.

వాదికి చెల్లించాల్సిన రుణ మొత్తాన్ని వడ్డీతో సహా వసూలు చేసేందుకు పై దావా మీ పై దాఖలు చేయబడింది. దావా దాఖలు చేసిన తరువాత కోర్టు ద్వారా మరియు రిజిష్టర్ పోస్ట్ ద్వారా మీకు సమన్లు పంపబడ్డాయి, అవి తిరిగివచ్చాయి. అప్పుడు గౌరవనీయ న్యాయస్థానం వాది దాఖలు చేసిన దావా గురించి సమన్లు జారీ చేయబడిందని మీకు తెలియజేయడానికి ఈ పేపర్‌లో ప్రచురించాలని ఆదేశాలు జారీ చేసింది. కాబట్టి మీరు వ్యక్తిగతంగా, లేదా మీ న్యాయవాది ద్వారా **ది. 13-11-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** కోర్టుకు హాజరై మీపై దాఖలైనా దావాలో మీ వివరణ ఇవ్వవలసి ఉంటుంది. మీరు పైన పేర్కొన విచారణ తేదిలో కోర్టుకు హాజరు కావడంలో విఫలమైతే, పై దావాపై మీకు ఆసక్తిలేదని భావించి, విచారణ జరిపి తీర్పు వెలువరిస్తారు.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 26-10-2024 సెల్: 98662 59514

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ పస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 327/2022

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం
-వాది

మరియు

D-1) ఆరేపల్లి నటరాజన్ అండ్ అనదర్
-ప్రతివాదులు

ప్రతివాదులకు సమన్లు

D-1: ఆరేపల్లి నటరాజన్, S/o. సత్యనారాయణ, డోర్ నెం. 4-125, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

D-2: ఆరేపల్లి రాధ, W/o. నటరాజన్, డోర్ నెం. 4-125, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలపిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 13-11-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 26-10-2024 సెల్: 98662 59514

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు-కమ్-పస్ట్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 313/2021

బ్యాంక్ ఆఫ్ బరోడా, నరసాపురం బ్రాంచ్, దాని బ్రాంచ్ మేనేజర్
-వాది

మరియు

D-1) జుత్తుక సావిత్రి అండ్ అనదర్
-ప్రతివాదులు

ప్రతివాదులకు సమన్లు

D-2: నిల్లా గిరిజాదుర్గ, W/o. శ్రీను, డోర్ నెం. 4-65, పుంతల ముసలమ్మ గుడి వద్ద, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

వాదికి చెల్లించాల్సిన రుణ మొత్తాన్ని వడ్డీతో సహా వసూలు చేసేందుకు పై దావా మీ పై దాఖలు చేయబడింది. దావా దాఖలు చేసిన తరువాత కోర్టు ద్వారా మరియు రిజిష్టర్ పోస్ట్ ద్వారా మీకు సమన్లు పంపబడ్డాయి, అవి తిరిగివచ్చాయి. అప్పుడు గౌరవనీయ న్యాయస్థానం వాది దాఖలు చేసిన దావా గురించి సమన్లు జారీ చేయబడిందని మీకు తెలియజేయడానికి ఈ పేపర్‌లో ప్రచురించాలని ఆదేశాలు జారీ చేసింది. కాబట్టి మీరు వ్యక్తిగతంగా, లేదా మీ న్యాయవాది ద్వారా **ది. 13-11-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** కోర్టుకు హాజరై మీపై దాఖలైనా దావాలో మీ వివరణ ఇవ్వవలసి ఉంటుంది. మీరు పైన పేర్కొన విచారణ తేదిలో కోర్టుకు హాజరు కావడంలో విఫలమైతే, పై దావాపై మీకు ఆసక్తిలేదని భావించి, విచారణ జరిపి తీర్పు వెలువరిస్తారు.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 10-11-2024 సెల్: 98662 59514

గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - నరసాపురం

నరసాపురం ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయంలో ఈనెల 14 నుంచి 20 వరకూ 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రేడ్ వన్ లైబ్రేరియన్ కెజెఎస్ఎల్.కుమారి తెలిపారు. విద్యార్థులు, స్థానిక విద్యాసంస్థలు, ఉపాధ్యాయులు, పుస్తక ప్రియులు, పట్టణ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా పండ త్రినాథ్, గ్రేడ్ వన్ లైబ్రేరియన్ కెజెఎస్ఎల్.కుమారి కోరారు.

తాడేపల్లిగూడెం : 57వ గ్రంథాలయ వారోత్సవాలు విజయవంతం చేయాలని పట్టణ ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయాధికారి వానపల్లి శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం స్థానిక శాఖా గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో గ్రంథాలయాధికారి వానపల్లి శ్రీనివాసరావు గ్రంథాలయ వారోత్సవాల కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 14 నుంచి 20 వరకు వారోత్సవాల కమిటీ ఆధ్వర్యంలో చిన్నారులకు వివిధ అంశాలపై పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేస్తామన్నారు. గరికిపాటి బాపయ్య శర్మ, ప్రత్తి వీరస్వామి, వి.జాన్ బాబు, ఎన్.సత్యం పాల్గొన్నారు.

పెంటపాడు శాఖ గ్రంథాలయంలో 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జరుగుతున్నట్లు శాఖ గ్రంథాలయ అధికారి మహమ్మద్ జుల్ఫికర్ అలి తెలిపారు.

పాలకోడేరు : ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు గొల్లలకోడేరు శాఖ గ్రంథాలయ అధికారి జి.బాలరాజు తెలిపారు. ఈమేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గ్రంథాలయ పాఠకులు విద్యార్థులు, చిన్నారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

లింగ నిర్ధారణా పరీక్షలు నేరం

నరసాపురం : లింగ నిర్ధారణ పరీక్షలు జరుపుతున్నట్లు తేలితే సంబంధిత స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని నరసాపురం ఆర్‌డిఒ దాసిరాజు హెచ్చరించారు. సోమవారం ఆర్‌డిఒ తన ఛాంబర్లో లింగ నిర్ధారణ, నివారణ సబ్‌డివిజనల్ కమిటీ సమావేశం నిర్వహించారు. డివిజన్‌లోని స్కానింగ్ సెంటర్లపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని చెప్పారు. డిఎస్‌పి మురళీకృష్ణ పాల్గొన్నారు.

కూరగాయల స్టాల్ ఏర్పాటు

మొగల్తూరు: ఏవిధమైన రసాయనాలు వేయకుండా జీవామృతం, కషాయాలు, ద్రావణాలు, బయోకల్చర్‌తో పండించిన కూరగాయలు, ఆకుకూరలు తినడం వల్ల ప్రతీ ఒక్కరూ ఆరోగ్యకరంగా ఉంటారని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సూచించారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రకృతి వ్యవసాయ విభాగం సిబ్బంది స్టాల్‌ను ఏర్పాటు చేశారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ : ఐజి

మొగల్తూరు : నేరాల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని ఇన్‌స్పెక్టర్ ఆఫ్ జనరల్ ఏలూరు రేంజ్ జివిజి.అశోక్ కుమార్ తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా సోమవారం సాయంత్రం మొగల్తూరు పోలీస్ స్టేషన్‌ను ఎస్‌పి అద్నాన్ నయీమ్ అస్మితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. అఘాయిత్యాలను షీ, మహాశక్తి తదితర టీముల ద్వారా నియంత్రించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించామన్నారు. గంజాయి నియంత్రణకు విశాఖపట్నం ఒరిస్సా బోర్డర్‌లోని అధికారం సమన్వయం చేసుకుని గంజాయి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. యువత బెట్టింగ్ యాప్‌లకు దూరంగా ఉండాలన్నారు. పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండి వారి ప్రవర్తనపై దృష్టి సారించాలన్నారు. సైబర్ క్రైమ్‌లో నగదు తమ ఖాతాల నుంచి పోగొట్టుకున్నట్లయితే 1903కు సమాచారం అందించి తమ ఖాతాను హోల్డ్ చేస్తామన్నారు. ముందుగా ఐజి అశోక్ కుమార్ పోలీసు వందనం స్వీకరించారు. ఆయన వెంట ఎఎస్‌పి ఎన్‌బికె మురళీకృష్ణ, సిఐ దుర్గాప్రసాద్, ఎస్‌ఐలు జి.వాసు, నాగలక్ష్మి సిబ్బంది ఉన్నారు.

పనుల పురోగతిపై సమీక్ష

మొగల్తూరు : మొగల్తూరులోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మొగల్తూరు మండల స్పెషల్ అధికారి సుజాత సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. సీసీ రోడ్ల నిర్మాణం, మినీ గోకులాల నిర్మాణం, మెన్ డేస్ పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా పనులు త్వరిగతిన పూర్తి చేయాలని సూచించారు. ఎంపిడిఒ సిహెచ్.త్రిశూలపాణి, టెక్నికల్ అసిస్టెంట్ జవ్వాది వెంకటేశ్వరరావు , ఇంజినీరింగ్, ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కాళ్ల : పెదఅమిరంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందినట్లు కాళ్ల పోలీసులు సోమవారం తెలిపారు. కాళ్ల ఎస్ఐ ఎన్.శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం ఉండి మండలం కోలమూరు గ్రామానికి చెందిన కూనపురాజు సత్యసూర్య వెంకట సుబ్బరాజు(60) ద్విచక్ర వాహనంపై భీమవరం పట్టణంలోని కూతురు ఇంటికి వెళ్లి తిరిగి వస్తుండగా పెదఅమిరం పరిధిలో ఉన్న ఉండి-భీమవరం రోడ్డులో ఉన్న అశోక్ లేలాండ్ షోరూం వద్దకు వచ్చేసరికి రహదారి పక్కన ఆగివున్న కారు డోర్ సడన్‌గా తీయడంతో ద్విచక్ర వాహనంకు తగిలింది. దీంతో కూనపురాజు సుబ్బరాజు రోడ్డుపై పడ్డాడు. వెనకనుంచి వస్తున్న ఆర్‌టిసి బస్సు అతని తలపైనుంచి వెళ్లడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. మృతుని అల్లుడు ఇందుకూరి గంగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భీమవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ శ్రీనివాసరావు తెలిపారు.

బెల్ట్ షాపు నిర్వాహకుని అరెస్టు

ఆచంట : బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠినచర్యలు తప్పవని పాలకొల్లు ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ మద్దాల శ్రీనివాస్ అన్నారు. పాలకొల్లు ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన దాడులలో ఆచంట మండలం పుచ్చల్లంక గ్రామానికి చెందిన యడ్ల శ్రీనివాస రావును అరెస్టు చేసి అతని వద్ద నుంచి 7 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొన్నారు. ఈ దాడులలో ఎస్ఐలు పి.మహేష్, జి.రఘు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ పస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 339/2022

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం
-వాది

మరియు

D-1) కట్టా మురళి అండ్ అనదర్
-ప్రతివాదులు

ప్రతివాదులకు సమన్లు

D-1: కట్టా మురళి, S/o. వెంకటేశ్వరరావు, డోర్ నెం. 5-104, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

D-2: కట్టా పద్మావతి, D/o. వెంకటేశ్వరరావు, డోర్ నెం. 5-104, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలపిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 13-11-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 26-10-2024 సెల్: 98662 59514

మహారాజశ్రీ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు-కమ్-పస్ట్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 124/2023

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, దాని బ్రాంచ్ మేనేజర్
-వాది

మరియు

D-1) కట్టా ఉష అండ్ అనదర్
-ప్రతివాదులు

ప్రతివాదులకు సమన్లు

D-1: కట్టా ఉష, W/o. రామారావు, డోర్ నెం. 2-32, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

D-2: పజ్జూరి రమేష్, S/o. మల్లేశ్వరరావు, డోర్ నెం. 19-5-11, బంగారువారిచెరువుగట్టు, పాలకొల్లు, ప॥గో॥జిల్లా.

వాదికి చెల్లించాల్సిన రుణ మొత్తాన్ని వడ్డీతో సహా వసూలు చేసేందుకు పై దావా మీ పై దాఖలు చేయబడింది. దావా దాఖలు చేసిన తరువాత కోర్టు ద్వారా మరియు రిజిష్టర్ పోస్ట్ ద్వారా మీకు సమన్లు పంపబడ్డాయి, అవి తిరిగివచ్చాయి. అప్పుడు గౌరవనీయ న్యాయస్థానం వాది దాఖలు చేసిన దావా గురించి సమన్లు జారీ చేయబడిందని మీకు తెలియజేయడానికి ఈ పేపర్‌లో ప్రచురించాలని ఆదేశాలు జారీ చేసింది. కాబట్టి మీరు వ్యక్తిగతంగా, లేదా మీ న్యాయవాది ద్వారా **ది. 13-11-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** కోర్టుకు హాజరై మీపై దాఖలైనా దావాలో మీ వివరణ ఇవ్వవలసి ఉంటుంది. మీరు పైన పేర్కొన విచారణ తేదిలో కోర్టుకు హాజరు కావడంలో విఫలమైతే, పై దావాపై మీకు ఆసక్తిలేదని భావించి, విచారణ జరిపి తీర్పు వెలువరిస్తారు.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 26-10-2024 సెల్: 98662 59514

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ పస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 241/2022

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం
-వాది

మరియు

D-1) ఆరేపల్లి నాగరత్నం అండ్ అనదర్
-ప్రతివాదులు

ప్రతివాదులకు సమన్లు

D-1: ఆరేపల్లి నాగరత్నం, W/o. రంగనాథం, డోర్ నెం. 3-125, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

D-2: వేముల వర్ధనరావు, S/o. చిరంజీవి, డోర్ నెం. 4-105, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలపిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 13-11-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 26-10-2024 సెల్: 98662 59514

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు-కమ్-పస్ట్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 223/2022

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, దాని బ్రాంచ్ మేనేజర్
-వాది

మరియు

D-1) ఆరేపల్లి నాగేశ్వరరావు అండ్ అనదర్
-ప్రతివాదులు

ప్రతివాదులకు సమన్లు

D-1: ఆరేపల్లి నాగేశ్వరరావు, S/o. పెదగంగరాజు, డోర్ నెం. 24-15-54, శంభునిపేట, పాలకొల్లు. ప॥గో॥జిల్లా.

D-2: వేముల రాము, S/o. మోహనరావు, డోర్ నెం. 4-120, కొంతేరు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

వాదికి చెల్లించాల్సిన రుణ మొత్తాన్ని వడ్డీతో సహా వసూలు చేసేందుకు పై దావా మీ పై దాఖలు చేయబడింది. దావా దాఖలు చేసిన తరువాత కోర్టు ద్వారా మరియు రిజిష్టర్ పోస్ట్ ద్వారా మీకు సమన్లు పంపబడ్డాయి, అవి తిరిగివచ్చాయి. అప్పుడు గౌరవనీయ న్యాయస్థానం వాది దాఖలు చేసిన దావా గురించి సమన్లు జారీ చేయబడిందని మీకు తెలియజేయడానికి ఈ పేపర్‌లో ప్రచురించాలని ఆదేశాలు జారీ చేసింది. కాబట్టి మీరు వ్యక్తిగతంగా, లేదా మీ న్యాయవాది ద్వారా **ది. 13-11-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** కోర్టుకు హాజరై మీపై దాఖలైనా దావాలో మీ వివరణ ఇవ్వవలసి ఉంటుంది. మీరు పైన పేర్కొన విచారణ తేదిలో కోర్టుకు హాజరు కావడంలో విఫలమైతే, పై దావాపై మీకు ఆసక్తిలేదని భావించి, విచారణ జరిపి తీర్పు వెలువరిస్తారు.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 26-10-2024 సెల్: 98662 59514

మహారాజశ్రీ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు-కమ్-పస్ట్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 118/2023

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, దాని బ్రాంచ్ మేనేజర్
-వాది

మరియు

D-1) షేక్ గౌస్ బీబీ అండ్ అనదర్
-ప్రతివాదులు

ప్రతివాదులకు సమన్లు

D-1: షేక్ గౌస్ బీబీ, W/o. మీరామదీన్, డోర్ నెం. 2-110, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

D-2: వేముల అశ్వనికుమార్, S/o. భాస్కరరావు, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

వాదికి చెల్లించాల్సిన రుణ మొత్తాన్ని వడ్డీతో సహా వసూలు చేసేందుకు పై దావా మీ పై దాఖలు చేయబడింది. దావా దాఖలు చేసిన తరువాత కోర్టు ద్వారా మరియు రిజిష్టర్ పోస్ట్ ద్వారా మీకు సమన్లు పంపబడ్డాయి, అవి తిరిగివచ్చాయి. అప్పుడు గౌరవనీయ న్యాయస్థానం వాది దాఖలు చేసిన దావా గురించి సమన్లు జారీ చేయబడిందని మీకు తెలియజేయడానికి ఈ పేపర్‌లో ప్రచురించాలని ఆదేశాలు జారీ చేసింది. కాబట్టి మీరు వ్యక్తిగతంగా, లేదా మీ న్యాయవాది ద్వారా **ది. 13-11-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** కోర్టుకు హాజరై మీపై దాఖలైనా దావాలో మీ వివరణ ఇవ్వవలసి ఉంటుంది. మీరు పైన పేర్కొన విచారణ తేదిలో కోర్టుకు హాజరు కావడంలో విఫలమైతే, పై దావాపై మీకు ఆసక్తిలేదని భావించి, విచారణ జరిపి తీర్పు వెలువరిస్తారు.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 26-10-2024 సెల్: 98662 59514

మహారాజశ్రీ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు-కమ్-పస్ట్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 122/2023

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, దాని బ్రాంచ్ మేనేజర్
-వాది

మరియు

D-1) బోళ్ళ సుజాత అండ్ అనదర్
-ప్రతివాదులు

ప్రతివాదులకు సమన్లు

D-1: బోళ్ళ సుజాత, W/o. సుబ్రహ్మణ్యం, డోర్ నెం. 3-75, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

D-2: వేముల అశ్వనికుమార్, S/o. భాస్కరరావు, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

వాదికి చెల్లించాల్సిన రుణ మొత్తాన్ని వడ్డీతో సహా వసూలు చేసేందుకు పై దావా మీ పై దాఖలు చేయబడింది. దావా దాఖలు చేసిన తరువాత కోర్టు ద్వారా మరియు రిజిష్టర్ పోస్ట్ ద్వారా మీకు సమన్లు పంపబడ్డాయి, అవి తిరిగివచ్చాయి. అప్పుడు గౌరవనీయ న్యాయస్థానం వాది దాఖలు చేసిన దావా గురించి సమన్లు జారీ చేయబడిందని మీకు తెలియజేయడానికి ఈ పేపర్‌లో ప్రచురించాలని ఆదేశాలు జారీ చేసింది. కాబట్టి మీరు వ్యక్తిగతంగా, లేదా మీ న్యాయవాది ద్వారా **ది. 13-11-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** కోర్టుకు హాజరై మీపై దాఖలైనా దావాలో మీ వివరణ ఇవ్వవలసి ఉంటుంది. మీరు పైన పేర్కొన విచారణ తేదిలో కోర్టుకు హాజరు కావడంలో విఫలమైతే, పై దావాపై మీకు ఆసక్తిలేదని భావించి, విచారణ జరిపి తీర్పు వెలువరిస్తారు.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 26-10-2024 సెల్: 98662 59514

మహారాజశ్రీ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు-కమ్-పస్ట్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 130/2023

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, దాని బ్రాంచ్ మేనేజర్
-వాది

మరియు

D-1) తోలేటి భవాణి అండ్ అనదర్
-ప్రతివాదులు

ప్రతివాదులకు సమన్లు

D-1: తోలేటి భవాణి, W/o. పాండురంగారావు, డోర్ నెం. 4-85, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

D-2: మారిశెట్టి వీరాస్వామి, S/o. అంజమూర్తి, డోర్ నెం. 4-108, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

వాదికి చెల్లించాల్సిన రుణ మొత్తాన్ని వడ్డీతో సహా వసూలు చేసేందుకు పై దావా మీ పై దాఖలు చేయబడింది. దావా దాఖలు చేసిన తరువాత కోర్టు ద్వారా మరియు రిజిష్టర్ పోస్ట్ ద్వారా మీకు సమన్లు పంపబడ్డాయి, అవి తిరిగివచ్చాయి. అప్పుడు గౌరవనీయ న్యాయస్థానం వాది దాఖలు చేసిన దావా గురించి సమన్లు జారీ చేయబడిందని మీకు తెలియజేయడానికి ఈ పేపర్‌లో ప్రచురించాలని ఆదేశాలు జారీ చేసింది. కాబట్టి మీరు వ్యక్తిగతంగా, లేదా మీ న్యాయవాది ద్వారా **ది. 13-11-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** కోర్టుకు హాజరై మీపై దాఖలైనా దావాలో మీ వివరణ ఇవ్వవలసి ఉంటుంది. మీరు పైన పేర్కొన విచారణ తేదిలో కోర్టుకు హాజరు కావడంలో విఫలమైతే, పై దావాపై మీకు ఆసక్తిలేదని భావించి, విచారణ జరిపి తీర్పు వెలువరిస్తారు.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 26-10-2024 సెల్: 98662 59514

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ పస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 291/2022

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం
-వాది

మరియు

D-1) కట్టా అనూరాధ అండ్ అనదర్
-ప్రతివాదులు

ప్రతివాదులకు సమన్లు

D-1: కట్టా అనూరాధ, W/o. కృష్ణమూర్తి, డోర్ నెం. 4-31/4, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

D-2: వేముల సుబ్బలక్ష్మి, W/o. చిరంజీవి, డోర్ నెం. 4-105, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలపిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 13-11-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 26-10-2024 సెల్: 98662 59514